News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :54 | ఖమ్మం | గురువారం, ఏప్రిల్ 11, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# భువనగిరి బాధ్యతలు రాజగోపాల్ రెడ్డికి



- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం పని చేసి గెలిపిస్తాం: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- రంజాన్ తర్వాత ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నామన్న రాజగోపాల్ రెడ్డి
- భువనగిరి లోక్ సభ నియోజకవర్గంలో అసలు బీఆర్ఎస్ లేనే లేదని వ్యాఖ్య
- తమకు బీజేపీతోనే పోటీ అన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**సీకే న్యూస్ హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం పని చేసి లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని రాజగోపాల్ రెడ్డి నివాసంలో భువనగిరి లోక్ సభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతల సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి నేతలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... రంజాన్ తర్వాత తాము ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నామన్నారు. భువనగిరి లోక్ సభ నియోజకవర్గంలో అసలు బీఆర్ఎస్ లేనే లేదన్నారు. తమకు ఇక్కడ బీజేపీతోనే పోటీ అని పేర్కొన్నారు. 21న పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు. మే మొదటివారంలో పార్టీ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ తెలంగాణకు రానున్నారని తెలిపారు. ఓవర్ కాన్ఫిడెన్స్‌గా వెళ్లకుండా కలిసికట్టుగా పని చేసి భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తామన్నారు.

# ముఖ్యమంత్రివా? లేక చెడ్డీ గ్యాంగ్ సభ్యుడివా?

## రేవంత్ పై హరీశ్ రావు ఫైర్

- కేసీఆర్ చెడ్డీ ఊడగొడతా అంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మండిపాటు
- పదేళ్ల పాటు సీఎంగా చేసిన వ్యక్తిపై ఇలాగేనా మాట్లాడేదని ప్రశ్న
- హరీశ్ రావు వ్యాఖ్యల వీడియోని పోస్ట్ చేసిన బీఆర్ఎస్

**సీకే న్యూస్ హైదరాబాద్ :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. సీఎంగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి భాష ఉపయోగించడమేంటని మండిపడ్డారు. 'నువ్వు ముఖ్యమంత్రివా లేక చెడ్డీ గ్యాంగ్ సభ్యుడివా' అంటూ తీవ్ర



వివరాలు 2లో..

# సీబీఐ ప్రశ్నించడంపై కవిత పిటిషన్.. విచారణ వాయిదా

- జైల్లో విచారించేందుకు సీబీఐకి కోర్టు అనుమతి
- తమ వాదనలు వినకుండానే సీబీఐకి అనుమతినివ్వడంపై కవిత పిటిషన్
- తదుపరి విచారణ ఏప్రిల్ 26కి వాయిదా



వివరాలు 2లో..






# చిన్నం బావి చౌరస్తా లోని ప్రజలతో మమేకమైన మంత్రి జూపల్లి

## గ్రామాల్లో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు





**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు ఉన్న సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయన సొంత నియోజకవర్గమైన కొల్లాపూర్ లోని చిన్నం బావి మండల చౌరస్తా లో బుధవారం మండల నాయకులు,ప్రజలతో మమేకమై త్రాగునీటి సమస్యలపై వారితో చర్చించారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటీ కోసం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,ప్రభుత్వం తరుపున అన్ని రకాలుగా సహకారం ఉంటుందని మంత్రి జూపల్లి తెలియజేశారు. అదే విధంగా పెద్దదగడ గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న వృషభ రాజుల బండలాగుడి పోటీలను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. గ్రామాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇలాంటి పోటీలు జరగాలని, గ్రామ ప్రజలు అందరూ కలిసికట్టుగా ఉంటూ పోటీలు విజయవంతం చేయాలని మంత్రి జూపల్లి వారికి సూచించారు ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల,మరియు గ్రామ మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ గ్రామ ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు మరియు మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా...

# గడప గడపకు వెళ్లడం మా లక్ష్యం

**23 వ వార్డు కౌన్సిలర్ ఆటంబాకం శ్రీనివాసులు రెడ్డి**



తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆదేశాలతో బుధవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన 23 వార్డు కౌన్సిలర్ ఆటంబాకం శ్రీనివాసులు రెడ్డి.రామన్న గెలుపు కోసం మేమందరం సిద్ధం అంటూ 23 వార్డు లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటంబాకం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికలకు సంబంధించి వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. వైసిపి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, పేర్కొన్నారు. రానున్న శాసనసభ ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయడంక మోగించడం తధ్యమన్నారు. మా ప్రధాన అజెండా ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ను గెలిపించుకోవడమేనన్నారు. తిరుపతి పార్లమెంటు సభ్యుడిగా మద్దిల గురుమూర్తిని గెలిపించాలని అభ్యర్థించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని కోరారు.23వ వార్డు లో జరిగిన ప్రచారం లో వార్డు లోని ప్రజలు ఫ్యాన్ గుర్తుకే తమ ఓటేసి రామన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ముక్తకంఠంతో ప్రకటించారు.ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ సీపీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మన రాజన్న బిడ్డని దీవించండి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

**ప్రభుత్వ విప్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మరియు తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్**

**సింహపురి టుడే (గూడూరు) ఏప్రిల్ 10**తిరుపతి జిల్లా గూడూరు ఒకటో పట్టణంలో వేలసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రచారం లో పాల్గొన్న మెరిగ మురళి

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు నిరుపేదల బడుగు బలహీన వర్గాల సేవకుడు కులమత బేధం లేని ఏకైక నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజన్న మార్గమే తన లక్ష్యంగా మార్చుకుని ముందుకు వెళ్తున్న నిరుపేదల పెన్నిధి, అక్కచెల్లెమ్మల తోబుట్టువు, అవ్వ తాతల మనవడు, చిరునవ్వుల చిన్నపిల్లల ముద్దుల మామయ్య మన జగనన్నకి ఓటు వేసి ఆశీర్వదించండి రాజన్న బిడ్డకి అండగా ఉండండి. మీ బిడ్డ మీ ఇంట్లో మంచి జరిగింది అనుకుంటేనే మీ ఆశీస్సులు అందించి ఓటు వేయండి లేదంటే వెయ్యొద్దు అని ధైర్యంగా చెప్పి మంచికి మాత్రమే అండగా నిలవండి మీ బిడ్డకి ఓటు సహాయం చేసి ఆశీర్వదించండి అని ఆంధ్ర రాష్ట్ర ప్రజలని అడిగిన ఏకైక నాయకుడు మన జగన్మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సీఈసీ సభ్యులు

స్వచ్ఛ ఆంధ్ర చైర్ పర్సన్ పోనక దేవసేనమ్మ,వైఎస్ఆర్సీపీ జడ్పిటిసి ఊటుకూరు యామిని, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చేవూరు విజయ్ మోహన్ రెడ్డి, గూడూరు పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, గూడూరు మండల కన్వీనర్ మల్లు విజయ్ కుమార్ రెడ్డి, తిరుపతి జిల్లా బీసీ సెల్ కార్యదర్శి బట్టా గోపి యాదవ్, ఎంపీపీ బూదూరు గురవయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు తాళ్లూరు శ్రీనివాసులు, శ్రీధర్ రెడ్డి ,వేమీ రెడ్డి సందీప్ రెడ్డి, మనుబోలు రూపేష్ రెడ్డి, మనుబోలు సతీష్ రెడ్డి, వైస్ ఎంపీపీ మడమనూరు శ్రీనివాసరెడ్డి, మూలె కిషోర్ రెడ్డి, సురేష్ రెడ్డి ,అశోక్ రెడ్డి, చింతల శ్రీనివాసులు, గూడూరు టౌన్ వైఎస్ఆర్సిపి మహిళా నాయకులు సుజనా రెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు యాదవ్, స్టేట్ యూత్ జనరల్ సెక్రెటరీ కొండూరు సునీల్ రెడ్డి, దయాకర్, కొట్టు అశోక్, 1వ వార్డు బొడ్డు జయరామయ్య, షబ్బీర్ (పండు), సూర్య గౌడ్ ,గూడూరు టౌన్ వైఎస్ఆర్సిపి మీడియా కన్వీనర్ సుశాంత్ భూషణ్ (చందు) గూడూరు పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# ఫోటో తీసినందుకు దాడి



10 ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి ఒంగోలు:బాలినేని కావ్యరెడ్డి, కార్పొరేటర్లు గోళ్ళ తిరుపతిరావు 37వ డివిజన్ లో ప్రచారం చేస్తుండగా వారి ప్రచారం లో వాలింటర్ సుజనప్రియా పాల్గొన్నింది అని ఫోటో తీసినందుకు ప్రభావతి గారి కుటుంబ సభ్యుల మీద విచక్షణరహితంగా దాడి చేయడం జరిగినది, స్థానిక నాయకులు మోహన్ రావు విషయం తెలుసుకొని వెళ్లి వారిని ప్రశ్నించినందుకు వారిపై కూడా వైసీపీ గూండాలు ఒక్కసారిగా పైకి దూకి దాడి చేసి గాయపరచడం జరిగినది.జనార్దన్ గారు విషయం తెలుసుకొని దాడిలో గాయపడిన టీడీపీ నాయకులు ఎమ్. మోహన్ రావు,%జష్ట్ర%. ప్రభావతి కుటుంబ

సభ్యులను పరామర్శించడం జరిగినది. తదుపరి బాధితులు తరుపున న్యాయం చేయాలని ప్రకాశం జిల్లా %బ్రా% గారిని కలిసి చర్యలు తీసుకోవాలని కోరిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు నియోజకవర్గ టీడీపీ, జనసేన మరియు బీజేపీ పార్టీల ఉమ్మడి ఏమ్మెల్యే అభ్యర్థి శ్రీ దామచర్ల జనార్ధన్ రావు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి

# ముఖ్యమంత్రివా? లేక చెడ్డీ గ్యాంగ్ సభ్యుడివా?

- మొదటి పేజి తరువాయి

వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు హరీశ్ రావు మాట్లాడిన వీడియోను బీఆర్ఎస్ పార్టీ ట్విట్టర్ లో పోస్ట్ చేసింది. ఇటీవల ఓ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. సిరిసిల్ల పర్యటనలో మాజీ సీఎం కేసీఆర్ రైతుల కష్టాలను చూసి చలించిపోయారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని ఆ వేదికపై డిమాండ్ చేశారని గుర్తుచేశారు. వడ్లకు రూ.500 లు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని గుర్తుచేస్తూ వెంటనే అమలు చేయాలని కేసీఆర్ డిమాండ్ చేశారన్నారు. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం తీవ్ర పదజాలంతో కేసీఆర్ పై విరుచుకుపడ్డారని హరీశ్ రావు ఆరోపించారు. కేసీఆర్ చెడ్డీ ఊడగొడతానని రేవంత్ రెడ్డి అనడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చి, పదేళ్లు ముఖ్యమంత్రిగా సేవలందించిన కేసీఆర్ పై ఇలాంటి భాష ఉపయోగిస్తావా అంటూ రేవంత్ పై హరీశ్ రావు ఫైర్ అయ్యారు.

# సీబీఐ ప్రశ్నించడంపై కవిత పిటిషన్.. విచారణ వాయిదా

- మొదటి పేజి తరువాయి

తనను ప్రశ్నించడాన్ని రౌస్ అవెన్యూ కోర్టులో కవిత సవాల్ చేశారు. నోటీసులు ఇవ్వకుండానే కవితను విచారించారని ఆమె తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. సీబీఐ నుంచి తమకు కౌంటర్ రిప్లై అందలేదని కవిత తరపు లాయర్ చెప్పగా... ఆ అవసరం లేదని సీబీఐ బదులిచ్చింది. శనివారమే (ఏప్రిల్ 6) కవితను తాము ప్రశ్నించామని... కాబట్టి కౌంటర్ దాఖలు చేయాల్సిన అవసరం లేదని తెలిపింది.

అయితే.. భవిష్యత్తులో జరిగే విచారణకు కచ్చితంగా ముందస్తు అనుమతి తీసుకోవాలని సీబీఐని జడ్జి ఆదేశించారు. తదుపరి విచారణను ఈనెల 26కి వాయిదా వేసింది. కవితను తీహార్ జైల్లో విచారించేందుకు సీబీఐకి ఏప్రిల్ 5న కోర్టు అనుమతిని ఇచ్చింది. అయితే, తమ వాదనలు వినకుండానే సీబీఐకి అనుమతిని ఇవ్వడాన్ని కోర్టులో కవిత సవాల్ చేశారు.

## గూడూరు వెంకటగిరి సూళ్లూరుపేట నియోజకవర్గాల నుండి వరప్రసాద రావు తనయుడి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిజెపి లో చేరికలు



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (10-04-2024)** గూడూరు పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో ఉన్న ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు నివాసంలో ఆయన కుమారుడి చేతుల మీదుగా బిజెపి కండువాలు కప్పుకున్న మూడు నియోజకవర్గాల బీసీ నాయకులు మరియు యువత.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమారుడు వెలగపల్లి నవీన్ గుప్తా మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ పేదల పార్టీ అనే గర్వంగా తిరుగుతూ పేదల కొరకే ఉన్న పార్టీ బిజెపి అని, నరేంద్ర మోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని పెద్దపెద్ద కంపెనీలు దేశానికి వచ్చాయని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఎంతగానో చేకూరిందని మోడీ ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రజలకు చేదోడుగా ఉన్నారని అన్నారు.భారతీయ జనతా పార్టీని ఆదరించమని కోరుతూ తిరుపతి ఎంపీ అభ్యర్థి అయిన మా నాన్న వెలగపల్లి వరప్రసాద్ రావు నీ ఆదరించమని ప్రజలను చేతులు జోడించి కోరారు.

మీ విలువైన ఓటును కమలం గుర్తుకు మరియు సైకిల్ గుర్తుపై వేసి మంచి మెజారిటీతో గెలిపించమని ప్రార్థించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 10** జూబ్లీహిల్స్ లోని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నివాసంలో బుధవారం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతల సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైయ్యారు.భువనగిరి లోక్ సభ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించేందుకు సమీక్ష సమావేశంలో సీఎం తో పాటు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఇతర ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శాలువా కప్పి సన్మానించారు.

# రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా మెమోరాండం...ఏఐకేఎంఎస్






**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 10:** రాష్ట్రంలో నెలకొన్న రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టరేట్ లో మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షాలతో ఈదురు గాలులతో పంట నేల నేలమట్టమైన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు అలాగేపండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని దళారుల నుండి రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు.అలాగే రైతుబంధు నిజమైన రైతులకు అందేలా చర్యలు తీసుకొని రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేయాలని కోరారు పంటలకు బీమా సంరక్షణ కల్పించి రైతు నష్టపోకుండా చూడాలని కోరారు ,బ్యాంకు రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అధికారంలోకి వచ్చే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో ఈ ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల సోమయ్య కళ్లెపు అడవయ్య నాయకులు నేరేడు స్వామి మామిడాల బాల మల్లేష్ ఇక్కిరి సహదేవ్ భూష శ్రీశైలం మార్గోడు సిద్దేశ్వర్ టంగుటూరు మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## నూతనంగా సాయిరాం వుడ్ ఫర్నిచర్ వర్క్స్.

## అల్యూమినియం మిషన్ డోర్స్. షాప్ ప్రారంభోత్సవం.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 10.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని బస్టాండు దగ్గర శ్రీ సాయిరాం వుడ్ ఫర్నిచర్ అల్యూమినియం మిషన్ డోర్స్. షాపు ప్రారంభోత్సవం చేసినారు.

ఓనరు పులిమామిడి బాలకృష్ణ చారి మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు అందుబాటులో ఉండే విధంగా అల్యూమినియం మిషన్ డోర్స్ అందుబాటులో కస్టమర్ కు ఉండాలని ఉద్దేశంతో షాపు ప్రారంభోత్సవం చేసినమని ఏ వస్తువు అయినా హెూల్సేల్ రిటైల్ కు తక్కువ ధరకు తయారుచేసి ఇవ్వబడును.

మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నూతనంగా ఇల్లు కట్టుకునే వారికి ప్రత్యేకంగా డిస్కౌంట్ ఇవ్వబడును అని నా వద్ద అల్యూమినియం డోర్స్ గ్లాస్ డోర్స్ జాలి డోర్స్ యూపీవీసీ మరియు డబ్ల్యు బి సి డోర్స్ లభించును అని మాట్లాడినారు.

## వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత
- లేళ్ల వెంకట్ రెడ్డి



**సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాతిరాం నాయక్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం అధిక ఉష్ణోగ్రతలు ఎండ తీవ్రత పెరుగుతున్న కారణంగా వడగాలుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.ఎండవేడిమి ఉండే సమయాల్లో వీలైనంతవరకు బయటకు రాకుండా ఉండాలని, తప్పనిసరి పరిస్థితిల్లో బయటకు వచ్చే పక్షంలో తగిన జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు.ఈ వేసవిలో లూజుగా ఉన్న కాటన్ దుస్తులను ధరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకట్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు, వృద్ధులు, చిన్నపిల్లల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య బయట అనవసరంగా తిరగకూడదు. కలుషిత ఆహారాన్ని తినకూడదు.మాంసాహారాన్ని, మసాలాలను తగ్గించాలి. మద్యం సేవించకూడదు.ఎండ నుంచి రక్షణ కల్పించేందుకు టోపీలు,గొడుగులు వినియోగించాలని కాంగ్రెస్ నేత లేళ్ల వెంకట్ రెడ్డి తెలిపారు.బయటకు వెళ్లేటప్పుడు నీళ్లు త్రాగి వెళ్లాలి. ఎక్కువగా ద్రవపదార్థాలను, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, ఓఆర్ఎస్ లాంటి ద్రావకాలను తీసుకోవాలన్నారు.

## భారాస నుండి భారతీయ జనతా పార్టీలోకి చేరికలు



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గం ప్రతినిధి బాదావత్ హాథిరామ్ నాయక్:** వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలంలో ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితికి చెందిన పలువురు ముఖ్య నేతలు ఈ రోజు బీజేపీ లో చేరారు. చల్లా శ్రీకాంత్, చల్లా నాగరాజు, పెనుగొండ నాగార్జున, సముద్రాల నర్సింహారావు, చల్లా కనకరావు, ఉమేష్ యాదవ్, తదితర నాయకులకు వినోద్ రావు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలోకి చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ- భారత దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవా అది కేవలం నరేంద్ర మోడీ తోనే సాధ్యమని చెప్పారు. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా తనని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని కాపాడుకొని దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి

- ఏ. ప్రదీప్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి






**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 10 :** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకొని, దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని రామన్నపేట మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి ఏ. ప్రదీప్ అన్నారు. బుధవారం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యంలో జరిగిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యాధి వచ్చాక చికిత్స చేయించుకోవడం కంటే వ్యాధి రాకుండా తీసుకునే జాగ్రత్తలే ముఖ్యమని ఆయన అన్నారు. కుటుంబ యజమాని అనారోగ్యంతో బాధపడుతుంటే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి పోతుందని, తద్వారా దేశ పురోభివృద్ధి కూడా జరగదని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ దురలవాట్లను విడనాడి కుటుంబ అభివృద్ధికి, దేశాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో రామన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం డి మజీద్, సీనియర్ న్యాయవాదులు నరేందర్ రావు, జినుకుల ప్రభాకర్, ప్యానల్ అడ్వకేట్లు మామిడి వెంకట్ రెడ్డి, దేవిడ్, స్వామి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జగతయ్య, మొగిలయ్య, వైద్యులు డాక్టర్ శ్వేత ప్రియాంక,డాక్టర్ మాదవా చారి , డాక్టర్ అంఖిత, డాక్టర్ లింగా యాదవ్, డాక్టర్ ముఖిత్, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది సాయిదీప్ , వైద్య సేవలకు వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

## "భజన" వారింటికి విచ్చేసిన మంత్రివర్యులు సీతక్క...

- పాల్గొన్న మానుకోట ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్...
- వివాహ వేడుక నిమిత్తము హాజరు...!!



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 10,** బూర్గంపహాడ్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,నాయకులు భజన సతీష్- ప్రసాద్ తమ్ముడు భజన సందీప్ వివాహ వేడుక ఇటీవల జరిగిన సందర్భంగా నేడు వారి స్వగృహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి ఆత్మీయ శుభాకాంక్షలు అందజేసిన రాష్ట్ర మంత్రి వర్యులు, అభిమాన నాయకురాలు దనసరి సీతక్క మరియు కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టా విజయ్ గాంధీ గారు- భోగాల శ్రీనివాస్ రెడ్డి - బూర్గంపహాడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మందా నాగరాజు -యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి- ఇరవెండి మాజీ సర్పంచ్ శ్రీలక్ష్మి -లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి-మొరంపల్లి బంజర మాజీ సర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి-ఇండికా రమేష్- అబ్దుల్ ఘని- సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసికంటి నాగమురళి- చెప్పరాజు- దాసరి-బార్ల శేషు, సాంబయ్య- గోనెల-చిన్న సడలు లక్ష్మణ్-పుట్టి లక్ష్మీనారాయణ- దుద్దుకూరి రమేష్-దేగల ధర్మయ్య-గొల్లకోటయ్య గుండె వెంకన్న-పొట్టి ప్రసాద్-యువజన కాంగ్రెస్ నాయకులు రహీం- కేసుపాక రాజేష్-హరీష్ యాదవ్-శనగ కిషోర్- పెరుమల్ల రాంబాబు అన్వేష్-గొల్లపూడి సత్యనారాయణ రాంబాబు- దుర్గ- చిర్రానాని- భద్ర-బాలా తదితర కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## విప్లవ కార్మికోద్యమ అమర యోధుడు..కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావుకు విప్లవ జోహార్లు...




**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 10:** అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుల్లో ఒకరైన కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు, ఊహతెలిసినప్పటి నుండే అసమానతలతో ఉన్న సమాజాన్ని చూశాడని, సమాజమంటే శ్రమ చేసేది ఒకరు,శ్రమను దోచుకొని విలాసాలను అనుభవించడం కాదని,సంపదను సృష్టిస్తున్న శ్రామికులకే సమాజ సంపదపై,అనుభవించడానికి హక్కు ఉంటుందని చెప్పి,అందుకు కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు(తాత) అనేక కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేశాడని,దోపిడీ వ్యవస్థ పై,పాలక వర్గ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించే,నిలదీసే చైతన్యాన్ని నింపాడని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు.ప్రజా కళలు, సంస్కృతులను బ్రతికించుకోవడానికి నిరంతరం తీవ్ర కృషి చేసిన గొప్ప విప్లవ ప్రజా సాంస్కృతికోద్యమ సారథి అని,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు.బుధవారం నాడు, ఆలేరు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కేంద్ర కార్యాలయంలో కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు (తాత) 9 వ,వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ..కామ్రేడ్ కానూరి తాత తన రచనలతో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలపై అనేక పాటలు,పద్యాలు, వీధినాటకాలు,నృత్యాలు ముఖ్యంగా,సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య ఇంకా చాలా మంది అమరవీరుల పై బుర్రకథలు చెప్పాడని పాటలు వ్రాసి,పాడిన గొప్ప విప్లవ సాంస్కృతిక ప్రజా కళా కారుడని కొనియాడారు. వందలాది మంది కళాకారులను ప్రజలకు అందించిని ఆదర్శ విప్లవ సాంస్కృతిక కమ్యూనిస్టు అని అన్నారు.దీపం ఆరిపోయే ముందు వెలుగు ఇస్తదని,కానీ ఆర్ ఎస్ ఎస్ – బీ జే పీ పది సంవత్సరాల కాలం పూర్తి అయ్యే ముందు కూడా ప్రజలకు ఏమీ చేయకుండానే,ఓడిపోతామని తెలిసీ కూడా,తిరిగి మూడవసారి అధికారానికి వస్తామని నాలుగువందల సీట్లు గెలుస్తామని ప్రజలను నమ్మించడానికి నాటకాలాడుతున్నారని అన్నారు.దేశాన్ని సర్వ నాశనం చేసిన బీ జే పీ ని,నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం ఇవ్వని,రైతులు కనీస మద్దతు ధర కోసం ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతుంటే కాల్చిచంపుతున్న,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం,అమ్మకానికి పెడుతున్న బీ జే పీ ని,దేశ సంపదను బడా కార్పోరేట్ సంస్థలకు దోచిపెడుతున్న బీ జే పీ ని ప్రజలు ఈసారి ఖచ్చితంగా ఓడిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ కే ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, పీ వై ఎల్ జిల్లా అద్యక్షులు సాదుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలిగా మారిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి.

- కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తుంది.
- ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ .

**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామం లో బుధవారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ ఉపాధి హామీ కూలీలను మరియు గ్రామస్తులను కలుసుకొని వారితో పాటు పనులలో పాల్గొని జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ని సత్తుపల్లి నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ తో గెలిపించాలి అని కోర్లగూడెం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించినరు.



గ్రామం లో ఎమ్మెల్యే ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కేంద్రం లోకి అధికారం లోకి రాగానే ప్రవేశపెట్టె పథకాల ను మరియు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ కేంద్రం లోకి అధికారం తీసుకు రావటానికి ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వెయ్యాలి అని ప్రచారం నిర్వహించినరు.

ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ , కల్లూరు మండలం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్య వైఖరిలో సత్తుపల్లి మున్సిపాలిటీ.

- అజాగ్రత్త వల్ల ఒక వ్యక్తి కుటుంబం రోడ్డు పాలు.



**సి.కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** సత్తుపల్లి మున్సిపాలిటీ వారి అజాగ్రత్త వల్ల ఒక అభాగ్యుడి కి కాలు విరిగింది రానున్న కాలంలో ఆ కుటుంబ జీవన ప్రయాణం ఎలా సాగుతుందో మున్సిపల్ కమిషనర్, చైర్మన్ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు బాధితుడి కుటుంబ సభ్యులు కోరుతున్నారు, విషయం ఏమిటంటే మంగళవారం ఉదయం మున్సిపాలిటీ యొక్క చెత్త ను తీసుకువెళ్లే ట్రాక్టర్ ట్రాలీ బేరింగ్ విరిగిపోయి వెంగళరావు నగర్ వద్దగల శివాలయం దగ్గర బోల్తాపడింది . ఆ పడ్డ ట్రాలీ నీ వెంటనే మెకానిక్ ని తీసుకుని వచ్చి రిపేర్ చేపీయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి దానిని రోడ్డుమీద వదిలేసిది కాక రోడ్డు సేఫ్టీ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓ అభాగ్యుడు కాలు తలకు భారీగా దెబ్బలు తగలటానికి కారణం అయ్యారు , ఇప్పుడు అతని పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది , దీనిపై వెంటనే స్పందించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే ని ఆ కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు , ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన మున్సిపాలిటీ సిబ్బందిపై మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు,గత కొంతకాలంగా మున్సిపాలిటీ సిబ్బంది ఇతర ఆఫీసర్లు చైర్మన్ పద్ధతి కూడా సరిగా బాగుండట్లేదు నగర ప్రాంతంలో డ్రైనేజీలను తీయమన్న సిబ్బందితో ఇబ్బందిగా ఉంది ఎమైనా చెయ్యడానికి మా చైర్మన్ అడగండి అంటున్నారు అని ప్రజలు తెలుపుతున్నారు.

## జూన్ 4 తర్వాత సోమిరెడ్డి అసెంబ్లీకి...కాకాణి జైలుకే



**సి.కె న్యూస్ :** కల్తీ మద్యం, నకిలీ డాక్యుమెంట్లు తదితర కేసుల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డికి జైలుశిక్ష తప్పదంటున్న న్యాయనిపుణులు

పాత కేసులకు తోడు ఐదేళ్ల వైసీపీ పాలనలో సర్వేపల్లి నియోజకవర్గంలో చేసిన పాపాలన్నీ కాకాణికి శాపాలుగా మారిన వైనం భూకుంభకోణాలు, అక్రమ మైనింగ్ తదితర వ్యవహారాల్లోనూ సమగ్ర విచారణ జరిగితే కాకాణికి తిప్పలు తప్పవంటున్న రాజకీయ విశ్లేషకులు

ఎప్పుడు జైలుకు పోతాడో తెలియని కాకాణి వెంట నడిస్తే తమ భవిష్యత్తును పాడుచేసుకోవడమే గాక సర్వేపల్లి నియోజకవర్గానికి ద్రోహం చేసినట్టేనని ఆందోళన చెందుతున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు

ఊళ్లకు ఊళ్లుగా తెలుగుదేశం పార్టీలో చేరిపోతున్న వైసీపీ కేడర్ వెంకటాచలం వడ్డిపాళేనికి చెందిన 24 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక యమమల రాజేంద్ర ఆధ్వర్యంలో టీడీపీ చేరిన వెంకటేశ్వర్లు, తొమ్మిదో వార్డు సభ్యుడు రాఘవేంద్ర, మస్తాన్ రావు, మురళి, అనిల్, శ్రీహరి, వెంకటరమణయ్య, అంకయ్య తదితరులకు నెల్లూరులోని వేదాయపాళెంలోని కార్యాలయంలో కండువాలు కప్పి స్వాగతం పలికిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

సర్వేపల్లి నియోజకవర్గ భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీలో చేరుతున్న, చేరబోతున్న ప్రతి ఒక్కరికీ ఆత్మీయ ఆహ్వానం పలికిన సోమిరెడ్డి

## కాంగ్రెస్ కార్యకర్త కుమార్తెలా సారి ఫంక్షన్ కి హాజరు హాయినా చెరుకు శ్రీనివాస్ రెడ్డి



చేగుంట ఏప్రిల్ 10 ( సి.కె న్యూస్ )మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలో మక్క రాజుపేట గ్రామానికి చెందిన పంబాల నాగరాజు కుమార్తెల సారీ ఫంక్షన్ కార్యక్రమానికి హాజరైన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, మాజీ ఏఎంసీ చైర్మన్ రజనక ప్రవీణ్ కుమార్, రాంపూర్ గ్రామం మాజీ సర్పంచ్ కాశ బోయిన భాస్కర్, యువ నాయకులు సంద్రు శ్రీకాంత్, కన్యారం సతీష్, సీనియర్ నాయకులు,చౌదరి శ్రీనివాస్,కాషాబోయిన శ్రీనివాస్,జుక్కంటి రాజు గౌడ్, మధు, యూత్ అధ్యక్షులు,మద్దూరి రాజు, భాగ్యరాజు,గీతాంజలి సిద్ధిరాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు విజయ్ రెడ్డి (అమర్) తదితరులు పాల్గొన్నారు

## అమ్మ ఆషా ఖాన్ ఛారిటబుల్ ట్రస్ట్ రంజాన్ సంతర్పణలు.

- పేదలకు బిర్యాని, దుస్తులు, రంజాన్ కిట్లు అందజేత.



సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.సత్తుపల్లి పట్టణంతో పాటు వివిధ ప్రాంతాల్లో అమ్మ ఆశా ఖాన్ ఛారిటబుల్ ట్రస్ట్ గత కొన్నేండ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వస్తోంది. రంజాన్ సందర్భంగా ప్రతి ఏటా పట్టణంలోని పేదలకు ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు పఠాన్ ఆషా ఖాన్ ఆధ్వర్యంలో ముస్లిం పేద కుటుంబాలతో పాటు పట్టణంలో అభాగ్యులకు, వికలాంగులకు, భిక్షాటకులకు రంజాన్ సందర్భంగా బిర్యాని, సేమియా, దుస్తులు, రంజాన్ కిట్లు అందించటం ట్రస్ట్ ఆనవాయితీగా నిర్వహించుకుంటూ వస్తోంది. అందులో భాగంగా బుధవారం పైన తెలిపిన వాటిని రంజాన్ సెలబ్రేషన్స్ పేరిట సత్తుపల్లి, పరిసర ప్రాంతాల్లో దాతల సహకారంతో 10 గ్రామాల్లో వితరణ చేశారు. సత్తుపల్లి మండలంలోని రామగోవిందాపురం, బుగ్గపాడు, తుంబూరు, కిష్టాపురం, కిస్టారం, పెనుబల్లి మండలం లంకపల్లి, లంకా సాగర్, వేంసూరు మండలం దుద్దేపూడి గ్రామాల్లో ఆశా ఖాన్ పేదలకు రంజాన్-ఏ -తోఫా పేరిట పండుగ సామాగ్రి సేమియా ప్యాకెట్లు, బియ్యం, కిరాణా సరుకులను పేద ముస్లిం కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా ముస్లిం సమాజానికి, పేదలకు ఛారిటబుల్ ట్రస్ట్ తరఫున నిర్వాహకురాలు ఆశా ఖాన్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ కోదండ రామాలయం నూతన పాలకమండలి ఎన్నిక .



సికె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్ . స్తానిక శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలో ఉగాది పర్వదినం నాడు సాయంత్రం 6 గంటలకు శ్రీ కోదండ రామాలయం ఆలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం 30 మంది ట్రస్ట్ సభ్యులతో జరిగినది. గౌరవ అధ్యక్షులుగా చలసాని సాంబశివరావు , గౌరవ సలహాదారులుగా కొత్తూరు ప్రభాకర్ , గుడిమెట్ల గాంధీ , కోరుకొండ వెంకటేశ్వరరావు , అధ్యక్షులుగా కొత్తూరు సత్యనారాయణ , కార్యదర్శిగా అనుమోలు సురేష్ కుమార్ , కోశాధికారిగా తోట రమేష్ బాబు తో పాటుగా 30 మంది సభ్యులను భక్తజనుల సాక్షిగా ఆలయ పూజారి ఆంజనేయులు తో పాటు వారి కుమారుడు ఫణి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.
ఈ కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద పాల్గొన్నారు. అనంతరం నాని అయ్యగారు పంచాంగ శ్రవణం కార్యక్రమం జరిగింది అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు కమిటీ వారు అందించడం జరిగినది.

## బోయ బిచ్చి నాయుడు పార్థివదేహానికి నివాళులర్పించిన కట్ట శ్రీనివాస్ ముదిరాజ్

- బహుజన ఐక్యవేదిక తాలూకా అధ్యక్షులు, మరియు బీఆర్ఎస్ నాయకులు కట్ట శ్రీనివాస్ ముదిరాజ్



సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:కొల్లాపూర్ మున్సిపల్ టౌన్ పదవ వార్డుకు చెందిన నల్ల పోతుల బోయ బిచ్చినాయుడు మంగళవారం స్వర్గస్తులైనారు బుధవారం వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బహుజన ఐక్యవేదిక తాలూకా అధ్యక్షులు,మరియు బీఆర్ఎస్ నాయకులు కట్ట శ్రీనివాస్ ముదిరాజ్. అనంతరం ఆయన మాట్లాడుతూ వారి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో పదవ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నాయకులు చిలక వెంకటస్వామి మరియు బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు కలీం, అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో పారదర్శకమైన ఎన్నికల ప్రక్రియకు అందరూ సహకరించాలి.....





- నామినేషన్ల దాఖలుకు ఎన్నికల సిబంధనలను పాటించాలి...
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కె.జెండగే

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 10:ప్రశాంత వాతావరణంలో పారదర్శకమైన ఎన్నికల ప్రక్రియకు అందరూ సహకరించాలని నామినేషన్ల దాఖలుకు ఎన్నికల సిబంధనలను పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కె.జెండగే వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.బుధవారం నాడు ఆయన కాన్ఫరెన్స్ హాలులో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైనారు..ఈ సందర్భంగా ఆయన భువనగిరి -14 పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుండి ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలు, అవలంబించాల్సిన విధానాలను వివరించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ నెల 18 నుండి రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల సమయంలో నామినేషన్లను అందించాల్సి ఉంటుందని తెలిపారు.సెలవు రోజు ఆదివారం మినహాయించి, మిగితా అన్ని పని దినాలను కలుపుకుని, తుది గడువు అయిన ఈ నెల 25 తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడతాయని అన్నారు.నిర్ణీత గడువు లోపు రిటర్నింగ్ అధికారి వద్దకు చేరుకున్న వారి నామినేషన్ ఫారాలు మాత్రమే స్వీకరించడం జరుగుతుందని స్పష్టం చేశారు.నామినేషన్ల సెక్యూరిటీ డిపాజిట్ క్రింద జనరల్ కేటగిరి చెందిన అభ్యర్థులు 25 వేలు, %జా, ూ% కేటగిరీలకు చెందిన అభ్యర్థులు 12 వేల ఐదు వందలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు.ఒక అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చని, అభ్యర్థి వెంట మరో నలుగురిని మాత్రమే లోనికి అనుమతిస్తారని,రిటర్నింగ్ కార్యాలయం వద్ద 100 మీటర్ల వరకు 3 వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు.జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులకు వారు పోటీ చేసే నియోజకవర్గం లోని ఎవరైనా ఒక ఓటరు నామినేషన్ ను ప్రతిపాదిస్తే సరిపోతుందని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వేరే పార్లమెంటు సెగ్మెంట్ కు చెందినవారైన పక్షంలో తప్పనిసరిగా వారి అసెంబ్లీ సెగ్మెంట్ ఏ.ఆర్.ఓ.నుండి ఓటరు ధ్రువీకరణ పత్రం సమర్పించాలని తెలిపారు. ముఖ్యంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా కొత్త బ్యాంకు అకౌంట్ తెరవాలని, దీని ద్వారానే ఎన్నికల వ్యయానికి సంబంధించిన లావాదేవీలు నిర్వహిస్తూ పక్కాగా రికార్డులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.అభ్యర్థులు గరిష్టంగా రూ.95 లక్షల వరకు ఎన్నికలలో ఖర్చు చేయవచ్చని, సంబంధిత బ్యాంకు అకౌంట్ లావాదేవీల ఆధారంగానే అభ్యర్థుల వ్యయాన్ని లెక్కించడం జరుగుతుందన్నారు.అభ్యర్థులు తమపై ఏవైనా క్రిమినల్ కేసులు ఉంటే నామినేషన్ పత్రంలో వివరాలను తప్పనిసరిగా పొందుపర్చాలని అన్నారు.నామినేషన్ దాఖలు చేసేందుకు అభ్యర్థి లేదా ప్రతిపాదించిన వారే స్వయంగా హాజరై నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుందని, అభ్యర్థులు ఆర్.ఓ. సమక్షంలో ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రమాణం చేయాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ సమర్పించే ముందు అన్ని అంశాలను క్షుణ్ణంగా చూసుకోవాలని, అన్నింటిని నమోదు చేయాలని, అభ్యర్థులకు సహాయపడేందుకు ఆర్.ఓ.కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ సైతం ఏర్పాటు చేస్తామని తెలిపారు.దాఖలైన నామినేషన్లను ఈ నెల 26 న పరిశీలించడం జరుగుతుందని, నామినేషన్ల ఉపసంహరణకు 29వ తేదీ చివరి గడువు అని తెలిపారు. ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ర్యాలీలకు ముందస్తుగానే సువిధ ద్వారా దరఖాస్తులు చేసుకుని అనుమతి పొందాలని, ముందు దరఖాస్తు చేసుకున్న వారికి ముందుగా అనుమతి ఇవ్వడం జరుగుతుందని సూచించారు. కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు వంటివి ముంద్రించే విషయంలో ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 127 లోని సూచనలు పాటించాలన్నారు.ఎన్నికల ప్రచార ప్రకటనలు, ప్రచార అంశాలు, ఎల్.ఈ.డీ. డిస్ ప్లే కంటెంట్ తదితర వాటికి ఎం.సి.ఎం.సి. ద్వారా అనుమతులు తీసుకోవాలని సూచించారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధి మొత్తంలో నిర్వహించే ప్రచార కార్యక్రమాలు, ఎల్.ఈ.డీ. వాహనాలు,హెలిప్యాడ్, హెలికాప్టర్ వంటి వాటి అనుమతులను ఆర్.ఓ.కార్యాలయం నుండి పొందాలని సూచించారు.కనీసం 48 గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్,జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బహు జన సమాజ్ పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, సిపిఐ నుండి బట్టుపల్లి అనూరాధ,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి కూరవెంకటేశ్, సోమ రవీందర్ రెడ్డి, ముల్తాన్ షా, భారత రాష్ట్ర సమితి నుండి రచ్చ శ్రీనివాస రెడ్డి, భారతీయ జనతా పార్టీ నుండి రత్నపురం బలరాం, ఎదుగాని సంతోశ్, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులోని సలార జంగ్ మ్యూజియం విజిట్ చేసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



చేగుంట ఏప్రిల్ 10 (సి.కె న్యూస్ )మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని చందాయి పెట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, హెచ్ఎం శ్రీ కిషన్ ఆధ్వర్యంలో పి ఎం షిరి లో భాగంగా నేడు హైదరాబాద్ లోని సలార్ జంగ్ మ్యూజియంను విద్యార్థుల్లో కలిసి విజిట్ చేయడం జరిగింది , హెచ్ఎం శ్రీ కిషన్ మాట్లాడుతూ మెదక్ జిల్లా చేగుంట మండలంలో కేవలం మా చందాయి పేట్ ప్రభుత్వ పాఠశాల ఎంపిక అవ్వడం చాలా అదృష్టమని అందులోనే భాగంగా ఈ టూర్ ప్రోగ్రామ్ అని దీనివల్ల విద్యార్థులకు మేధాశక్తి పెరుగుతుందని , అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విట్టల్ రెడ్డి, అజిత, నర్సింలు, సౌజన్య, సప్న, వీణ, సిద్ధిరాములు, ప్రవీణ్, రాజు, రమేష్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## అందరిచూపు కల్పవృక్ష నారసింహుని వైపే ....





ఇక్కడ ముడుపులు కోరిక తీరినట్లే......

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 10,భద్రాద్రి దివ్య క్షేత్రంలో ఎన్నో లీలలు చూపుతున్న దేవుడు కల్పవృక్ష నారసింహుడు.ఎంతో విశేషమైన ఈ భద్రాద్రి పుణ్యక్షేత్రం లో సాక్షాత్తు ఆ లక్ష్మీ నారసింహుడు ప్రసాదించిన కల్పవృక్ష నారసింహ సాలగ్రామ మూర్తి చూపుతున్న లీలలు ఎన్నో ఇక్కడ ముడుపులు కడితే కోరిన కోర్కెలు నెరవేరతాయని భక్తుల విశ్వాసం.భద్రాచలం రామ దర్శనం కొరకు వచ్చే భక్తులు సైతం కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్ష నారసింహ స్వామి వారిని దర్శిస్తూ తరిస్తున్నారు.ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ ఇక్కడ కొలువైన దేవుడు సాక్షాత్తు లక్ష్మీ నారసింహ స్వామి వారి వర ప్రసాదమని అందుకే ప్రతి నిత్యం వందల మంది భక్తులు ముడుపులు కట్టి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారని అన్నారు .అందుకే ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా దేశ నలుమూలల నుండి భక్తులు రావడంతో ఆశ్రమ ప్రాంగణం అంతా జన సంద్రాన్ని తలపిస్తున్నదని ప్రతినిత్యం సామాన్య ప్రజానీకం తో పాటు విఐపి లు సైతం క్యూ కడుతూ స్వామివారికి ముడుపులు కట్టి పూజలు చేయడం జరుగుతున్నదని సాలగ్రామ తీర్థం తీసుకుంటే మంచిదని, భక్తులు ప్రతినిత్యం సాలగ్రామ తీర్థం కొరకు పోటీ పడుతూ వస్తున్నారని అన్నారు. అంతేకాకుండా కోరి కొలిస్తే భక్తుల పాలిట కొంగు బంగారం గా కోర్కెలు తీరుస్తున్న దేవ దేవుడు ఆ కల్పవృక్ష నాసింహుడని అందుకే అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తూ తరిస్తున్నారని అన్నారు. ఎన్నో మహిమలు చూపుతున్న కల్పవృక్ష నారసింహ సాలగ్రామ మూర్తి దర్శనం కొరకు వచ్చే భక్తులకు ప్రతి నిత్యం అన్నప్రసాదాన్ని అందిస్తున్నామని సుదూర ప్రాంతాలనుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి అన్నారు.

సి కె న్యూస్:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గంలో ఏన్కూర్ మండలం జూలూరుపాడు మండలం లో పర్యటించిన ఖమ్మం పార్లమెంటు బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇక కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని గ్యారంటీ అంటే నరేంద్ర మోడీ అని ప్రజలు మోడీ రాజ్యం రామరాజ్యమని ఎక్కడికెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మిమ్మల్ని పార్లమెంటుకు పంపిస్తామని మళ్లీ మోడీ ప్రధాని అవుతారని మోడీ పాలన బాగుంటుంది అని ప్రజలు గట్టి నమ్మకంతో నన్ను ఎన్నుతట్టి ముందుకు నడిపిస్తున్నారని ఆ ఆదరణ చూసి నాకు చాలా ఆనందంగా ఉందని మోడీ పథకాలు ఎన్ని ప్రవేశపెట్టిన ఇక్కడున్న రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పథకాలు మాయని డబ్బాలు కొట్టుకుంటున్నారని రామరాజ్యం వస్తే అందరికీ సమానత్వం ఉంటుందని నేను గెలవటం ఖాయమని కానీ భారీ మెజార్టీతో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా నేను పార్లమెంట్లోకి అడుగు పెట్టాలని ప్రజల్లో మమేకమై వారి కష్టసుఖాలు తెలుసుకుంటున్నానని ఖమ్మం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాంద్ర వినోద్ రావు భారీ ర్యాలీతో పర్యటించారు ఆయన వెంట రాష్ట్ర మోర్చా అధ్యక్షులు రమేష్ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి చిలుకూరి రమేష్ బిజెపి జిల్లా నాయకులు మద్దినేని సతీష్ జూలూరుపాడు మండల బిజెపి అధ్యక్షులు సిరి పరుపు ప్రసాద్ బంజారా జిల్లా బిజెపి నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మట్ట దంపతులు.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న ముస్లిం సోదరి,సోదరులకు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టారాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట విజయ్ కుమార్ దయానంద్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. 30 రోజులపాటు ముస్లిం సోదరులు నిష్టతో ఉపవాస దీక్ష చేశారని వారి కుటుంబాలపై అల్లాదయ ఉండాలని మట్ట దంపతులు ఆకాక్షించి ముస్లిం సోదరులు ఆనందంగా రంజాన్ పండగ జరుపుకోవాలని వారి కుటుంబాలకు తమ శుభాకాంక్షలు తెలిపారు.

## గుంతకల్లు వాలెంటరీలు ముఖ్యముడి రాజీనామా



ఏప్రిల్ 10 సి కె న్యూస్ గుంటకల్ నియోజకవర్గం రిపోర్టర్ (రాజు) గుంతకల్ పట్టణంలోని పదో వార్డుకి చెందిన 22 మంది వాలంటరీలు రాజీనామా చేశారు. ఎమ్మెల్యే వై వెంకట్రాంరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని , అలాగే సీఎం జగన్ మరోసారి సీఎం చేసుకోవాలని కోరారు. ప్రజల్లోకి వెల్లి గుంటకల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరిస్తామని తెలిపారు.

# నేడు దివ్య ఖురాన్ ఆవిర్భవించిన పవిత్ర దినం

## ముస్లిం సహోదరులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు







పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తూ ఉన్నాయి. అలాగే లౌకిక రాజ్యమైనా మన దేశంలో మన ముస్లిం సహోదరులు జరుపుకునే పండుగలలో పవిత్రమైన అతి ముఖ్యమైన పండుగ రంజాన్. దీన్ని “ఈద్” అని “ఈద్-ఉల్-ఫితర్’ అని కూడా అంటారు. ముస్లింలు చాంద్రమాన కేలండరును అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల ‘రంజాన్’, దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం ‘ దివ్య ఖురాన్’ గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే! క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే ‘ రంజాన్ మాసం’. అందుకే ఈ పండుగ ఇస్లాం కేలండర్ ప్రకారం రంజాన్ నెల మొదటిరోజున ప్రారంభమవుతుంది. రాత్రి చంద్ర దర్శనం కాగానే మసీదుల్లో “తరావీ నమాజ్’ అనే ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

### మానవులను కష్టాల నుండి కాపాడేదే రంజాన్ మాసం

ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యమున్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు కఠిన ‘రోజా’ ఉపవాస దీక్షలు దానధర్మాలు ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుంది. మహ్మద్ ప్రవక్త లా ఇల్లాహ ఇల్లాల్ల అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్లు చరిత్ర చెబుతోంది. ఈ మాసంలో రోజుకు ఐదు పర్యాయాలు నమాజ్‌తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. పవిత్ర మాసంలో దానధర్మాలకు కూడా ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నెలలో చనిపోతే నేరుగా స్వర్గానికి చేరుతారని నరకపు ద్వారాలు మూసి ఉంటాయని ముస్లింల సహోదరుల ప్రగాఢ నమ్మకం.

### సహారి నుండి ఇఫ్తార్ వరకూ ఉపవాస దీక్షలు

రంజాన్ మాసంలో సూర్యోదయం కంటే ముందు నుండి సూర్యాస్తమయం వరకు నీరు ఆహారం కనీసం నోటిలో ఊరే లాలాజలం కూడా మింగకుండా కఠోర ఉపవాస దీక్ష చేపడతారు. వయస్సులో తారతమ్యం లేకుండా చిన్న పెద్ద ముసలి వారు సైతం భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలో ఉంటారు. ఉపవాస దీక్షలతో బలహీనతలు వ్యసనాలను జయించవచ్చని ఇస్లాం మత గురువులు చెబుతారు. ఉపవాస దీక్షల వల్ల జీర్ణశక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని శాస్త్రం చెబుతుంది. ఉపవాస దీక్షలు (రోజా)సహారీతో ప్రారంభమై ఇఫ్తార్‌తో ముగుస్తుంది. ఖర్జూరపు పండు తిని దీక్ష విరమించే ముస్లింలు ఆ తర్వాత పలురకాలైన రుచికరమైన వంటకాలను భుజిస్తారు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో ప్రయాణంలో ఉన్న వారు ఉపవాసదీక్ష ఉప్పుతో కూడా విరమించే అనుమతిఉంది. ఈ వంటకాలతో పాటు సంప్రదాయ వంట హలీమ్‌ను తయారు చేసుకుని తింటారు.

### ప్రవక్తల నుండి సామాన్యుల వరకూ సుర్మా సాంప్రదాయం




ముస్లిం సహోదరుల మరొక ఆచారం కళ్లకు ‘సుర్మా’ పెట్టుకోవడం. సుర్మా పెట్టుకోవడం కూడా ముస్లింలు సున్నతిగానే భావిస్తారు. ప్రవక్త హజరత్ మహ్మద్ ఎప్పుడూ సుర్మా పెట్టుకునేవారని అంటారు. కాటుక లాగే కళ్లకు రాసుకునే సుర్మా పౌడర్ రూపంలో ఉంటుంది. ముస్లింలు అందమైన భరిణెల్లో వీటిని దాచుకొని ఇంటికి వచ్చిన అతిథులకు అత్తరుతో పాటు కళ్లకు పెట్టు కోవడానికి కూడా ఇవ్వడం సంప్రదాయం.ప్రతి నమాజుకు ముందు సాంప్రదాయం ప్రకారం ముఖం, కాళు ్ళ, చేతులు శుభ్రం చేసుకుని సుర్మా పెట్టుకుంటారు ఇది కళ్ళకు మేలుచేయడమే కాకుండా కొత్త అందాన్నిస్తుంది.

### అల్లాహ్ కృప కోసం నమాజ్

ప్రతి మాసంలోను శుక్రవారం రోజున ముస్లింలు నమాజ్ చేయడం ఆనవాయితీగా వస్తూనే ఉంది. ఇక రంజాన్ మాసంలో మత పెద్దలతో నమాజ్ చేయించడం ప్రశస్తమైనది. మసీదుకు వెళ్ళలేనివారు తాము ఉన్న స్థలాన్ని శుభ్రం చేసుకొని ప్రార్థన చేసి భగవంతుడి కృపకు పాత్రులవుతారు. ముస్లింలు రంజాన్ ఆఖరు పది రోజులు ఇళ్ళు వదలి మసీదుల్లో ఉంటూ మహా ప్రవక్త అల్లాహ్ గురించి ప్రార్థనలతో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకుంటారు. రంజాన్ పండుగను ఈదుర్ ఫితర్ అని అంటారు. నెల పొడుపు చంద్రుని దర్శించిన తరువాత రోజు ఉదయం పండుగను జరుపుకొంటారు. పండుగ ప్రార్థనలను ఈద్గాలోనే జరుపుతారు. నమాజ్ అనంతరం ముస్లింలు ముస్లిమేతరులు ఒకరినొకరు స్నేహభావం పెంపొందించుకొనుటకు ‘అలయ్ బలయ్ అంటూ ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలను తెలుపుకొంటారు. పండుగ రోజు షీర్ ఖుర్మా అనబడే మధురమైన సేమియాను తప్పక వండి ఆత్మీయులకు తినిపిస్తారు. నేటితో వీరి నెలరోజుల ఉపవాస దీక్ష పూర్తవుతుంది.

### దానధర్మాలతో మానవత్వం పరిమళించే రంజాన్ మాసం

ఖురాన్ సిద్దాంతం ప్రకారం తాము సంపాదించిన దానిలో పేదవారి కొరకు కనీసం నూటికి రెండు రూపాయలు అయినా దానధర్మం చేయాలని భావిస్తారు, పండ్లు, గోధుమలు, సేమియా, బట్టలు, బంగారం మొదలినవి దానం చేయాలని ఖురాన్ చెబుతోంది. రంజాన్ నెలలో ఇలా దానం చేస్తే నిరుపేద వారు కూడా పండుగ పూట సంతోషంగా ఉంటారని ముస్లిం పెద్దలు చెబుతుంటారు. ఈ దానధర్మ గుణం భక్తి భావన సంవత్సరం మొత్తం అనుసరించాలని పవిత్ర రంజాన్ నెలతో ప్రారంబిస్తారు. ఆకలి అంటే ఎంత కఠీనంగా ఉంటుందో స్వయంగా అనుభవిస్తే తప్ప అనుభవంలోకి రాదనే భావనతో ఈ రంజాన్ ‘రోజా’ ఉపవాసదీక్షలు అనే సూత్రాన్ని ప్రతిపాదించారు. లోకంలో ఎంతో మంది అభాగ్యులు నిరుపేదలు ఆకలితో అలమటిస్తూ దుర్భరమైన జీవితాలను వెల్లబుచ్చుతున్న వారి కొరకు మానవత్వంతో విధిగా తమ సంపాదనలో కొంత శాతం కేటాయించి సాటివారికి దాన ధర్మాలు చేయాలి అని సూచించారు, మనకు ఆకలి వేస్తే భరించడం ఎంత కష్టమో ‘రోజా’ ఉపవాసం ద్వార తెలియజేసి సాటి నిరుపేదలకు దానధర్మాలు చేయమని పవిత్ర ఖురాన్ సూచిస్తుంది. మానవీయ విలువలను తెలియజేసే పవిత్ర ఖురాన్ గ్రంధాన్ని తప్పకుండా ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు చదవాలి లేదా వినాలి అనే నియమమం కుడా ఉంది.

వ్యాసకర్త: పోతుగంటి సంపత్ కుమార్
ఇండిపెండెంట్ జర్నలిస్ట్ యాదాద్రి భువనగిరి జిల్లా...

# విద్యార్థి సంఘాలకు అండగా నిలుస్తాం జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నందు జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో విద్యార్థులకు చేస్తున్న సేవలకు గుర్తించి ఎమ్మెల్సీ మరియు రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ చేతుల మీదుగా మెమెంటో అందుకున్న భద్రాది కొత్తగూడెం జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి సంఘాలన్నింటికీ అన్ని విధాలుగా అండదండగా ఉంటామని తెలియజేశారు అంతేకాకుండా ఏ దేశ భవిష్యత్తు అయినా సరే విద్యార్థుల మీదే ఆధారపడి ఉంటుందని నాణ్యమైన విద్య అందిన దేశం పురోగతి సాధిస్తుందని తెలిపారు...

# భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల పై సమీక్ష సమావేశం.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 10, కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్.ఓ.టు జి.ఎం జీవి కోటిరెడ్డి, కన్వీనర్ ఆధ్వర్యంలో తేదీ. 14 ఏప్రిల్ 2024 న జరగనున్న భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతోత్సవం ఏర్పాట్ల పై ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మరియు ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం తో పాటు పర్సనల్ మేనేజర్ బి. శివ కేశవరావు, ఎస్.ఈ (ఈ, ఎం) టి.శ్రీకాంత్, డిప్యూ.ఎస్.ఈ (సివిల్) అచ్యుత రామయ్య, కే.చంద్రశేఖర్ ఎస్.ఈ (ఎస్.ఎం.ఎం.సీ) ఎం.వి.టి.సి-ఎస్.సి లైసెన్ ఆఫీసర్, భూక్య రాందాస్, ఎస్.ఈ (ఎస్.ఎం.ఎం.సీ), జీకే ఓ.సి, ఎస్.టి. లైసెన్ ఆఫీసర్, తేజావత్ వీరన్న, ఈ.ఈ (ఈ%డ%ఎం) జీకే ఓ.సి, అంతోటి. నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ ఫర్ సింగరేణి ఎస్.సి అండ్ ఎస్.టి ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్, ఆర్.సురేష్, బ్రాంచ్ సెక్రటరీ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ కొత్తగూడెం ఏరియా, పొంగాటి అంకుస్, ఎస్.సి అసోసియేషన్ సెంట్రల్ కమిటీ మెంబర్, బి.వెంకటస్వామి, ఎస్.సి. అసోసియేషన్ వైస్.ప్రెసిడెంట్, వి. హీరలాల్, ఎస్.టి అసోసియేషన్ సెక్రటరీ, డి.భీమయ్య, ఎస్.టి అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ పిఓ జి.సంఘమిత్ర, సిహెచ్. సాగర్, సింగరేణి సేవ సమితి కోఆర్డినేటర్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కార్బైడ్ రహిత మామిడి మేళ ప్రారంభం

ముఖ్య అతిథి పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య



సీ కే న్యూస్ :ఖమ్మం జిల్లాలోని కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక పెవెలియన్ గ్రౌండ్ లో కార్బైడ్ రహిత మామిడి మేళ ద్వారా ఖమ్మం నగర ప్రజలకు వివిధ రకాల మామిడిపళ్ళను సరసమైన ధరలకు అందజేస్తున్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య పాల్గొని ప్రారంభించారు . కార్బైడ్ రహిత మామిడి పండ్లను తినండి ఆరోగ్యానికి కాపాడుకోండి అని సందేశాన్ని ఇచ్చారు . ఈ సందర్భంగా ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ 2013 సంవత్సరంలో ఉన్న కలెక్టర్ సిద్ధార్థ జైన్ మరియు మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి హయాంలో ప్రారంభించామని . ఆ నాట్ నుండి ఈ నాటికి వర్కు ప్రజల ఆదరణతో 12 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలియపరిచారు . ఎలాంటి రసాయనిక పదార్థాలు వాడకుండా ట్రైలలో , రైఫినింగ్ చాంబర్ ద్వారా ఈ మామిడి పండ్లను పండించి అమ్ముతున్నామని . మా దగ్గర చిన్న రసం మామిడి పండ్లు , బంగినపల్లి పండ్లు , చెరుకు రసం , దశేరి , హిమాయత్ , పెద్దరసం , సువర్ణరేఖ , ఆల్ ఫన్ సో, మల్లిక , పచ్చడి మామిడికాయలు , తెల్ల గులాబీ , జలాలు , నీలం వంటి మరెన్నో నాటు రకాల మామిడి పళ్ళు లభిస్తాయి అని అతి తక్కువ ధరలకే వినియోగదారుల సంతృప్తి, వారి అభిరుచి మేరకు అన్ని రకాల మామిడిపళ్ళను అందుబాటులో ఉన్నాయన్నారు . 10కేజీలు కొన్నవారికి 1కేజీ (ఫ్రీ) ఉచితమని , సుమారుగా 45 రోజులు అందుబాటులో ఉంటామన్నారు . ఈ సంవత్సరం కాపు తక్కువగా ఉన్నందువలన కావున ప్రజలు త్వరపడి కొని మధురమైన మామిడిపండ్ల రకాలను ఆస్వాదించండి... అంటూ ఉత్తమ ఆదర్శ రైతు బానోత్ లక్ష్మణ్ నాయక్ మామిడి ప్రియులకు ఆహ్వానం పలికారు . మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్ ను 9908848371 సంప్రదించవలసినదిగా కోరారు .

# దిశా ఆధ్వర్యంలో పేద ముస్లింలకు రంజాన్ తోఫా



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 10,దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ చైర్మన్ బీవీ రాజు వైస్ చైర్మన్ కళ్యాణి ల ఆదేశాను సారం భద్రాచలం పట్టణంలోని పేద ముస్లింలకు రంజాన్ తోఫా ను అందించారు. ఈ సందర్భంగా దిశ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ పూజ లక్ష్మీ మాట్లాడుతూ దిశా ఆధ్వర్యంలో అనేక రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నామని గుర్తు చేశారు రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లింలకు ఏదో ఒక సహాయం అందించాలన్న ఉద్దేశంతో నిత్యవసర వస్తువులతో కూడిన తోఫా ను ముస్లిం కుటుంబాలకు అందిస్తున్నామని అన్నారు. దిశా ఆధ్వర్యంలో ఒంటరి మహిళలకు పేద మహిళలకు అన్ని రకాల అండదండలు అందిస్తున్నామని భవిష్యత్తులో దిశా సేవలు మరింతగా విస్తృత పరుస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో దిశా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# ఆరోగ్యానికి మించిన సంపద లేదు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 10,ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యానికి మించిన సంపద లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో బుధవారం కొత్తగూడెం కోర్టు ప్రాంగణంలో జరిగిన మెడికల్ హెల్త్ క్యాంపును జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ పాటిల్ వసంత్ ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో జరిగిన హెల్త్ క్యాంపులో ప్రిన్సిపల్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచడానికి మరియు ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడమే ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. పేదరికం, విద్య, సామాజిక చైతన్యం, వైద్యుల అందుబాటు, నివసించే ప్రదేశం, భౌతిక వాతావరణం, పర్యావరణం, కాలుష్యం, సామాజిక పరిస్థితులు, ప్రకృతి విపత్తులు మొదలగు అనేక అంశాలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని అన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ గొల్లపూడి భానుమతి మాట్లాడుతూ అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవసరమైన వారికి ఉచితంగ మందులు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగ కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ వైద్యులు దేవుడితో సమానమని కరోనా కష్ట కాలంలో ప్రజలను ప్రాణాల ప్రాణంగా పెట్టి ఆదుకున్నారని ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్త్ చెకప్ చేయించుకోవాలని ఆరోగ్యంగా ఉంటేనే మానసికంగ దృఢంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బత్తుల రామారావు, కె. సాయి శ్రీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి ఏజీపీ ఏపూరి బాబురావు, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు గాజుల రామమూర్తి, శెట్టిపల్లి వెంకట రామారావు, బి చిరంజీవి రావు, ఎర్రపాటి కృష్ణ,వై. వై. నాయుడు, మెడికల్ ఆఫీసర్ స్టాఫ్ నర్స్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.....ఎం.స్వరాజ్యంసీ డీ పీ ఓ.



సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 10 :అంగన్వాడీ కేంద్రాలను పిల్లలు,తల్లులు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని భువనగిరి సీ డీ పీ ఓ ఎం. స్వరాజ్యం కోరారు. బుధవారం భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ నగర్, అర్బన్ కాలనీల్లో జరిగిన “ ఈ సీ సీ డే” కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం 3o,4o పిల్లలకు ప్రోగ్రెస్ కార్డు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే. పద్మ అంగన్వాడీ టీచర్లు కే. సునీత, సీ ఎచ్ రూప,అంబేద్కర్ నగర్, అర్బన్ కాలనీ తల్లులు,పిల్లలు పాల్గొన్నారు..

# రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోరిక బలరాం నాయక్ విజయం ఖాయం..

- ఆంధ్రలో మిలీనమైన ఐదు పంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం....
- మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 10,**మాజీ గ్రంథాల చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుతూ భద్రాచలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్నటువంటి పోరిక బలరాం నాయక్ అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని... తెలంగాణ రాష్ట్రంలో దృతరాష్ట్ర ప్రాంగణం అంతమొందించి కాంగ్రెస్ పార్టీ ప్రజల మనలను అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఇచ్చిన 6 గ్యారంటీ లను అమలు చేసి సంక్షేమ పాలనను ప్రజలకు అందించే దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుంది....

దానిలో భాగంగానే పార్లమెంట్ ఎలక్షన్ మేనిఫెస్టోలో భద్రాచల రామాలయానికి మరియు పట్టణా అభివృద్ధికి ఆటంకం అయినటువంటి ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ద్వారా ఆంధ్రాలో మెలినమైన ఎటపాక,కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, గుండాల, పురుషోత్తపట్నం ఐదు పంచాయతీలను తిరిగి భద్రాచలంలో మిలీనం చేసి భద్రాచల రామాలయాన్ని భద్రాచల పట్టణాన్ని అభివృద్ధి చేసి తీరుతామని హామీ ఇవ్వడం జరిగింది.

ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి అంటే అది ఒక కాంగ్రెస్ పార్టీకి సాధ్యమని తెలంగాణ ప్రజలను నమ్ముతున్నారని, అందుకే మహబూబాబాద్ పార్లమెంట్ బరిలో ఉన్న బలరాం నాయక్ అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని, దేశంలో కూడా ఇండియా కోటమే అధికారం చేపట్టి రాహుల్ గాంధీ గారు ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని ఆయన ఘంటపదంగా చెప్పారు. ఎన్నికల ప్రచారంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల్ల రాము, అన్నేం రామిరెడ్డి మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు గాలికి వదిలేయడం సిగ్గుచేటు:టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు



**సి కే న్యూస్ :**టి జి ఓ భవన్లో టీజీవో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు %బ+ూ% ఖమ్మం జిల్లా కార్యదర్శి శ్రీ మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో ప్రెస్మీట్ ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ...మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంది కాబట్టి ఉద్యోగుల సమస్యలపై తీసుకున్న కార్యాచరణ కొంత వేగం తగ్గింది. తప్ప సమస్యలపై తమ ప్రాతినిధ్యం నిరంతరం కొనసాగుతుంది అని తెలియజేశారు

. ఉద్యోగుల సమస్యలపై నిన్నటిదాకా నాయకులు గా చలామణి అయిన వారు తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకుని ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేసి నేడు మాట్లాడుతుండటం సిగ్గుచేటు అని తెలిపారు. బకాయిపడిన డిఏలు 1 -7- 2022 నాటికి 6,40,000 మంది ఉద్యోగులకు 2500 కోట్లు రెండవ డి ఏ 01-01-2023 నాటికి 1800 వందల కోట్లు 1 -7 -2023 నాటికి 1100 కోట్లు మొత్తం 5400 కోట్లు ఉద్యోగులకు అందాలని ....నాలుగవ డిఏ పిఆర్సి లో కలుస్తుంది.. కాబట్టి వీటన్నింటినీ దశలవారీగా ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత సాధించుకుంటామని తెలిపారు..

ముఖ్యంగా నగదుతో సంబంధంలేని సమస్యలు చాలా ఉన్నాయి. మొదటిది 317 జీవో అందులో భార్యాభర్తలు తల ఒకచోట పనిచేస్తూ ఉన్నారు.. కనీస మానవత్వం లేకుండా 317 జీవోతో ప్రభావితం అయిన ఉద్యోగులకు కౌన్సిలింగ్ కూడా నిర్వహించకుండా ఎక్కడో సంగారెడ్డి వారిని భద్రాచలంలో... సత్తుపల్లిలో అత్యంత దూరంగా పోస్టింగ్లు ఇవ్వడం తో వారి మనోవేదన అరణ్య రోదన అయింది..

ఈ విషయమై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి సమస్యలు అన్నీ కూడా వివరించడం జరిగింది..

రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఏపీ నుండి 10 సంవత్సరాల తర్వాత నాలుగో తరగతి ఉద్యోగులను తెలంగాణకు తీసుకువచ్చిన ఘనత ప్రస్తుత టీజీవో నాయకత్వానికి చెందుతుంది..

కాబట్టి ఉద్యోగులను అవమానించడం అనేది గత పది సంవత్సరాలుగా చూసాము ఆ పరిస్థితులు మారడం కోసం ఉద్యోగుల ఆత్మ గౌరవం కాపాడటం కోసం ప్రస్తుత ఉద్యోగ సంఘాల నాయకత్వం పనిచేస్తుంది. అని తెలిపారు.. వైద్య ఆరోగ్య శాఖకు చెందిన 142 జీవోను పున సమీక్షించాలి అని మధ్యంతర భృతిని ఐదు శాతం నుండి 20 శాతం వరకు పెంచాలి అని... ఎన్నికల కోడ్ ముగియగానే సాధారణ బదిలీలను కౌన్సిలింగ్ పద్ధతిలో నిర్వహించాలని ...జిల్లాస్థాయి డివిజన్ స్థాయి.... మండల స్థాయి అధికారుల పట్ల అవమానకరంగా అనుచితంగా ప్రవర్తిస్తున్న కొంతమంది జిల్లా కలెక్టర్ల పైన తగు చర్యలు తీసుకోవాలి అని ..

20 24 మార్చి 31వ తేదీ లోపు పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులు రీ షెడ్యూల్ చేయాలి అని.. %బ+ూ% రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు గారు అన్నారు...

ఈ కార్యక్రమంలో టిజిఓ మహిళా నాయకురాలు సుధారాణి విజయలక్ష్మి డిపి గణేష్ సతీష్ మోదుగు వెంకటేశ్వర్లు పి వీరస్వామి ఎన్.వి.కృష్ణారావు పుష్ప రాజ్ వి రమేష్ సంజీవరెడ్డి నాగేశ్వరరావు రమణ మరియు టీఎన్జీవో నాయకులు కొణిదల శ్రీనివాసరావు గుంటుపల్లి శ్రీనివాసరావు గంగవరపు బాలకృష్ణ జైపాల్ దుర్గాప్రసాద్ తాళ్లూరు శ్రీకాంత్ వెంకట్రావు రాజకుమార్ భీముడు తేజావత్ శ్రీనివాస్ విజయ్ గోపయ్య డ్రైవర్ల సంఘం నుండి ఎండి హకీమ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నుండి దిక్కు నాయక్ అస్మత్ బేగ్ తదితరులు పాల్గొన్నారు..

# లంబాడీలు అస్తిత్వ పోరాటాలకు సిద్ధం అవ్వాలి.....

- ప్రొఫెసర్ %డ% డాక్టర్ జిలకర శ్రీనివాస్..
- భారత రాజ్యాంగం ప్రమాదంలో వుంది - టాను నాయక్
- ఉద్యమ స్ఫూర్తితో లంబాడీలు పోరాటానికి సిద్ధం అవ్వాలి - ప్రొఫెసర్ జిలకర శ్రీనివాస్.....
- లంబాడి వ్యతిరేక ప్రభుత్వాలకు, పార్లమెంట్ ఎన్నికల్లో లంబాడీలు తగిన బుద్ధి చెప్తాం : LHPS రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్....
- పాల్గొన్న 33 జిల్లాల ప్రతినిధులు...



**సి కె న్యూస్ ప్రతినిధి:** లంబాడి హక్కుల పోరాట సంఘం ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర మొదటి ప్లీనరీ సమావేశాలు గుగులోతు భీమా నాయక ఆధ్వర్యంలో స్థానిక హనుమకొండ పట్టణంలోని గిరిజన భవన్ లో అత్యంత ఉత్సాహబరీతంగా అజ్మీర వెంకట్ నాయక్,సురేష్ నాయక్ అధ్యక్షతన ప్లీనరీ సమావేశం కొనసాగింది...

ఈ ప్లీనరీ సమావేశాలకు ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ %డ% డాక్టర్ జిలకర శ్రీనివాస్ గారు హాజరై ప్రసంగించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడీలు అస్తిత్వ పోరాటాలకు సిద్ధం అవ్వాలని, లంబాడి జాతిలో అనేకమంది విప్లవ వీరులు పుట్టారని అనేక విప్లవాలకు పుట్టినిల్లుగా లంబాడి తండాలు నిలిచాయని తెలిపారు.. ఆనాడు భూమి కోసం భుక్తి కోసం మాతృదేశ విముక్తి కోసం సాయుధ పోరాటాన్ని నడిపిన నాయకులలో దొరలను తరిమికొట్టిన వీరుడు లంబాడి బిడ్డ టాను నాయక్ అని తెలియపరిచారు.. టాను నాయక్ స్ఫూర్తితో లంబాడీలు మరో పోరాటానికి సిద్ధమవ్వాలని అన్నారు.. ప్రస్తుతం దేశంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపకపోతే మనలాంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల బిడ్డలు వాళ్ల ఇంట్లో బానిసలుగా బతికే రోజులు వస్తాయని తెలిపారు... మరోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకొస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తారని తద్వారం మనుధర్మ శాస్త్రం అమలు చేసి చాతూర్ పట్టణ వ్యవస్థ తీసుకొచ్చి కింది కులాలను పై కులాల వారు పాలించే రోజులు వస్తాయని తెలిపారు.. తద్వారా మన అస్తిత్వాన్ని కోల్పోయి వారి కింద బానిసగా బతికే ప్రమాదం ఉందని అన్నారు.. అందుకోసమే లంబాడిలు అస్తిత్వ పోరాటాలకు సిద్ధంగా అవ్వాలని తెలిపారు ... ప్రజాస్వామ్య దేశంలో ఓటు అత్యంత కీలకమని ఆ ఓటుతోనే పాలకులకు బుద్ధి చెప్పాలని అన్నారు...

అదే విధంగా గుగులోతు భీమా నాయక్ మాట్లాడుతూ లంబాడీలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకొచ్చింది కేవలం లంబాడిలే అని కానీ లంబాడీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని భీమా నాయక్ అన్నారు.. తక్షణమే లంబాడీలకు మంత్రి పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు...

అనంతరం రాష్ట్ర నూతన కమిటీని జిలకర శ్రీనివాస్ గారు ప్రకటించడం జరిగింది..... రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులుగా గుగులోతు భీమా నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు....

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా హనుమకొండ నుండి అజ్మీరా వెంకట్ నాయక్ ను ఎన్నుకున్నారు.... 22 మందితో రాష్ట్ర కార్యవర్గాన్ని వివిధ జిల్లాల ప్రతినిధులను ఎన్నుకున్నారు .....

తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు.!!

1) గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ పెంచుతూ కేంద్ర ప్రభుత్వం జీవో జారీ చేయాలి...
2) రాష్ట్రంలో లంబాడి వర్గానికి తక్షణమే కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవి కేటాయించాలి..
3) తండాల అభివృద్ధికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి, తండాలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించాలి..
4) సాగులో ఉన్న అటవీ భూములకు అన్నింటికీ పూర్తి పట్టా హక్కులు ఇవ్వాలి...
5) లంబాడి భాషకు లిపిని గుర్తించి రాజ్యాంగం లో ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలి...
6) లంబడి సంస్కృతిలో భాగంగా తీజ్ ,సేవలాల్ మహారాష్ పండుగలకు పూర్తి సెలవు దినంగా ప్రకటించాలి
7) గిరిజన ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలి...
8) ఆశ్రమ గిరిజన పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి..
9) ఏజెన్సీలో 1/70, పీసా చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలి..
10) జీవో నెంబర్ 46 ను రద్దు చేసి నష్టపోయిన పోలీస్ అభ్యర్థులకు న్యాయం చేయాలి..

ఈ కార్యక్రమంలో భారత్ బచావో జాతీయ నాయకులు జై సింగ్ రాథోడ్,భారత్ బచావో రాష్ట్ర నాయకులు వెంగల్ రెడ్డి, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు వీరన్న నాయక్, ఎన్ఐటి పరిశోధక విద్యార్థి ఆంగోత్ లోక్ నాయక్, ఎన్ టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్, ఎల్ హెచ్ పీస్ మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు ఉష బాయి,స్వప్న బాయి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్,తెలంగాణ శ్రీనివాస్ నాయక్,పాపవత్ గోపి నాయక్,గిరి నాయక్,బాలు నాయక్, శివ వర్మ నాయక్,ప్రవీణ్ నాయక్,రాందాస్ నాయక్,సుధాకర్ నాయక్,నవీన్ నాయక్ 33 జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు....

# అభివృద్ధి సంక్షేమం బీజేపీతోనే సాధ్యం




- ప్రజలకు కావాల్సింది ఉచిత విద్యా వైద్యం
- నన్ను గెలిపిస్తే సేవకుడినై పని చేస్తా:- డా" బూర నర్సయ్య గౌడ్, భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి

**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 10 :**ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో వివిధ కుల సంఘాలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. 12 కుల సంఘాలు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అభ్యర్థిత్వానికి సంపూర్ణ మద్దతు తెలియజేశాయి.మద్దతు తెలిపిన 12 కుల సంఘాలకు ఆయన ధన్యవాదాలు తెలియజేసారు.బుధవారం కొలంపాక మల్లికార్జున ఫంక్షన్ హాల్లో బిజెపి కార్యకర్తలతో సమావేశమైన సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ..దేశంలో సుస్థిర అభివృద్ధి సాధించాలంటే అది బిజెపితోనే సాధ్యమని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. దేశంలో ప్రజలందరూ కోరుకునేది విద్యా వైద్య మని అది బిజెపితోనే సాధ్యమని ఆయన అన్నారు.అదేవిధంగా సుస్థిర అభివృద్ధి సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత మోడీదేనని అన్నారు. తాను ఎంపీగా గెలిస్తే ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని డాక్టర్ వృత్తిలో చేపట్టిన అనుభవాన్ని అందరికీ పంచుతానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి అశోక్ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమార స్వామి ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీను జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్ ఉపాధ్యక్షులు మాసాపేట రాజు రవి సురేష్ శ్రీనివాస్ మహిళా మోర్చా ఉపాధ్యక్షులు లక్ష్మి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అర్చన శక్తి కేంద్రం ఇంచార్జ్లు తెరల శంకర్ వడ్డేపల్లి కిషన్ భూత అధ్యక్షులు సందీప్ శంకర్ సోషల్ మీడియా కన్వీనర్ విద్యాధర్ ఆయా కుల సంఘాల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.



# ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డులకు సన్మానం



**సి కే న్యూస్** ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డులు సిహెచ్. తిరుమలరాజు, ఎన్. నాగయ్య ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో,%ూా=% ఏసీపీ సుశీల్ సింగ్, హోంగార్డ్ ఆర్ ఐ సురేష్, హెడ్ కానిస్టేబుల్ దత్తురామ్, హోంగార్డ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు బంక శ్రీను, పి ఎల్ సి వెంకన్న, రవిబాబు గురుమూర్తి, గౌస్, పవన్, మొదలగు హోంగార్డ్ ఆఫీసర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు

# NSUI రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశ కార్యక్రమం,

## ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ.





**సి కె న్యూస్ పటాన్చెరు నియోజకవర్గం** /సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం మండల పరిధిలోని శ్రీ కన్వెన్షన్ హాల్లో %చీూఖ×% రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నహాక సమావేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మెదక్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ మంత్రి కొండ సురేఖ హాజరయ్యారు,ఈ సందర్భంగా కొండ సురేఖ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ సీటు చాలా కీలకమని ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి పూర్తిస్థాయిలో పనిచేయాలని నీలం మధు ముదిరాజ్ గెలుపుకు అందరు సహకరించాలని ఆమె కార్యకర్తలకి సూచించారు, ఇందిరాగాంధీ పోటీ చేసిన గడ్డ మెదకు గడ్డ అని ఈ గడ్డ పైన నాకు మెదక్ ఎంపీ సీటు ఇవ్వడం చాలా సంతోషమని మెదకులో కాంగ్రెస్ పార్టీ గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని నీలం మధు ముదిరాజ్ అన్నారు, ఈ కార్యక్రమంలో పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఈనియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి %ణజజ% సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ నిర్మలా జగ్గారెడ్డి, ఇస్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ బాలమణి శ్రీశైలం ,%×చీఖజ% జిల్లా అధ్యక్షుడు కొల్కూరి నరసింహా, జిన్నారం మండలం ఎంపీపీ రవీందర్ గౌడ్, %చీూఖ×% విద్యార్థి సంఘాల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీపీలు, హాజరయ్యారు...

# బిజెపి ముత్తిరెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు ఆడేపు వెంకన్న



**సికే న్యూస్ (యాదగిరి) మోటకొండూరు ప్రతినిధి ఏప్రిల్ 10:**భారతీయ జనతా పార్టీ ముత్తిరెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గా గ్రామానికి చెందిన ఆడేపు వెంకన్న నియామకం అయ్యారు.ఈ మేరకు మోటకొండూరు మండల అధ్యక్షుడు తండా కృష్ణ వారికి నియమకపత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆడేపు వెంకన్న మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో పార్టీ బలోపితం కోసం కృషి చేస్తానని తెలిపారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు జోరుక ఎల్లేష్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి లు యెల్లంల శ్రీధర్ రెడ్డి, ఆలేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి తుమ్మల నాగేశ్వరావుని కలిసిన తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 10 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు కలిశారు. బుధవారం గండుగలపల్లిలోని మంత్రి స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పలు సమస్యలను విన్నవించారు. సహకార సంఘాల్లో రైతులు తీసుకున్న రుణాలను రీ షెడ్యూల్ చేసి కొత్త రుణాలను ఇప్పించేందుకు చొరవ చూపాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. వర్షాలు సకాలంలో లేకపోవడంతో రైతులు కొంత నష్టాల్లో ఉన్నారని, కావున కొత్త రుణాలు వచ్చే మార్గం చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి తుమ్మల వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల లచ్చిరెడ్డి, ఎంపీటీసీ కొమ్మినేని ప్రభాకర్ రావు, మాజీ సర్పంచ్ పోట్రు శరత్ బాబు, మాజీ జడ్పిటిసి మూకర్ ప్రసాద్, సామినేని రామ అప్పారావు, మర్శకట్ల బాబురావు, తవిడిశెట్టి యుగంధర్, జగన్మోహన్రావు, వంకాయపాటి వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ నుండి 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక.

జిల్లా నాయకులు చేరుకు శివయ్య గౌడ్ ఆధ్వర్యంలో.

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో .

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 11.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్. ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు ఈతాపు రాములు. మాజీ సర్పంచ్ మొగిలి పాక నరసింహ మాజీ ఉపసర్పంచి కొండల్ రెడ్డి జిల్లా నాయకులు ఈతపు రాములు గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి వీరస్వామి బొక్క బుచ్చిరెడ్డి ఇంజమూరి రమేషా పోలపల్లి బాలకృష్ణ మరియు గ్రామంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు 200 మంది వరకు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. బోనగిరి పార్లమెంటు అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో అందరూ కలిసికట్టుగా పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరినారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీపీ. జడ్పిటిసి. మాజీ సర్పంచులు.మాజీ ఎంపీటీసీలు మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లాలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి.ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 10,** జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీస్ అధికారులతో బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏజెన్సీ ప్రాంత పోలీస్ స్టేషన్లో పనిచేసే పోలీస్ అధికారులంతా మావోయిస్టుల కదలికల పై ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా తెలంగాణ- ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల పోలీస్ స్టేషన్లలో పనిచేసే అధికారులు నిషేధిత సిపిఐ మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలియజేసారు.అనంతరం ఏజెన్సీ ప్రాంత పోలీస్ స్టేషన్లలో నమోదైన పలు కేసుల వివరాలను మరియు అక్కడ ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎప్పటి కప్పుడు సందర్శిస్తూ సరైన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.జిల్లాలోని ఏజెన్సీ సరిహద్దు గ్రామాల్లోని ప్రజలు ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొని ఓటింగ్ శాతాన్ని పెంచేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి మరియు ఏజెన్సీ ప్రాంత పోలీస్ స్టేషన్లలో పనిచేసే పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 10,** జిల్లా కలెక్టర్ ప్రియాంక అల జిల్లా ప్రజలకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఆమె ఒక ప్రకటనలో జారీ చేశారు. నెలవంక రాకతో ప్రారంభమైన రంజాన్ మాసం మళ్లీ నెలవంక దర్శనం తో ముగుస్తుందని చెప్పారు. దాతృత్వ, ధార్మిక చింతన కలయిక పవిత్ర రంజాన్ మాసమని ఆమె చెప్పారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిన రంజాన్ మాసమును ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారని ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు,ఆధ్యాత్మిక చింతన , దాన ధర్మాలు చేపడతానన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆమె ఆకాంక్షించారు.

# రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులో గట్టి నిఘా పెట్టాలి

- **లోక్ సభా ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి**
- **సెక్టార్ అధికారుల పాత్ర కీలకం**
- **నల్గొండ జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ హరిచందన**

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 10** రాష్ట్ర సరిహద్దు పోస్టులో గట్టిగా ఏర్పాటు చేసి లోక్సభ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలని అందులో సెక్టర్ అధికారుల పాత్ర కీలకమైనదని నల్లగొండ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హరిచంద్ర అన్నారు

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో నియమించిన అన్ని బృందాలు ఎన్నికల శిక్షణ అనంతరం ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలని నల్గొండ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హరిచందన అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏ.ఆర్.ఓ లు, సెక్టార్ అధికారులు, నియమించిన బృందాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సూర్యాపేట జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 13 నల్గొండ పార్లమెంట్ నియోజక పరిధిలో సూర్యాపేట,కోదాడ, హుజూర్ నగర్ అసెంబ్లీ సెగ్మెంట్స్ ఉన్నాయని అలాగే 14 భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గ పరిధి తుంగతుర్తి 6 మండలాలు ఉన్నాయని అన్నారు. ఎన్నికల నిర్వహణలో నియమించిన సెక్టార్ అధికారుల పాత్ర కీలకమని ఎన్నికల నిర్వహణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరు కూడా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా స్వీప్ కార్యక్రమంలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో 729 ప్రాంతాల్లో 1201 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు. గుర్తించిన 163 ప్రాంతాల్లో 238 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో గట్టి నిఘా ఉంచాలని తెలిపారు. అర్హులైన అందరికి ఎపిక్ కార్డులు జారీ చేయాలని సూచించారు. అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో వెబ్ క్యాస్టింగ్ చేపట్టాలని అన్నారు. ఈ సిఐ సూచించిన విదంగా వృద్ధులు, వికలాంగుకు హొమ్ ఓటింగ్ చేపట్టాలని అన్నారు. మే 18 న నోటిఫికేషన్ విడుదల అవుతున్నందున నామినేషన్ ప్రక్రియ మొదలవుతుందని తెలుపుతూ జిల్లాలో కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉంటే తెలపాలని అన్నారు.



తదుపరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లలో 1201 కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నాని, జిల్లాలో 9,98,333 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. ముఖ్యంగా వేసవి దృష్ట్యా చెక్ పోస్టులులో తనిఖీలు చేపట్టే ఎస్ ఎస్ టి బృందాలకు త్రాగునీరు, కూలర్, మరుగుదొడ్లు సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలో అంగవైకల్యం ఉన్న ఓటర్లు 17,212 మంది అలాగే 85 సంవత్సరాలు నిండిన 6,424 మంది ఓటర్లు ఉన్నారని ఏర్పాటు చేసిన టీమ్స్ ద్వారా హొమ్ ఓటింగ్ చేపడుతామని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 48 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని ఎన్నికల నిర్వహణకు పి.ఓ, ఏ.పి.ఓలు, అలాగే ఈవీఎం ల మొదటి ర్యాండమైజేషన్ చేపట్టామని పేర్కొన్నారు. సమస్యాత్మక కేంద్రాల్లో గట్టి నిఘా ఉంచామని అలాగే అన్ని కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో 112 రూట్స్ ఏర్పాటు చేసి 123 మంది సెక్టార్ అధికారులను నియమించమని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 6,296 మంది సిబ్బందిని నియమించమని తెలిపారు. జిల్లా అంతటా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉందని అన్ని చెక్పోస్టుల్లో స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం, వెండి, ఇతర వస్తువులు గ్రీవెన్స్ కమిటీ ద్వారా పరిశీలన తదుపరి బాధితులకు అందచేస్తున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంటగో 48 అమ్మఆదర్శ పాఠశాలలో పనులు వేగవంతంగా జతుగుతున్నాయని ఈ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో అర్హులైన వారికి 98.55 శాతం ఎపిక్ కార్డులు జరిచేసామని అన్నారు.

తదుపరి జిల్లా యస్.పి రాహుల్ హెగ్డే మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన అన్ని చెక్పోస్టుల్లో పటిష్ఠ నిఘా ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని తనిఖీలు చేయడం జరుగుతుందని అలాగే గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో నిఘా పెంచామని అలాగే ఇప్పటికే రెండు పారా మిలటరీ బృందాలు జిల్లాలకు వచ్చాయని పోలింగ్ రోజున, రూట్ వారీగా %వజఎ% ల తరలింపులో గట్టి బ్లాందోబస్తు నిర్వహిస్తామని %టర్, ఎఝఎ% బృందాలతో కలసి పనిచేస్తున్నమని తెలిపారు.

నల్గొండ యస్.పి. చందన దీప్తి మాట్లాడుతూ ఎక్కడ కూడా ఎలాంటి వైలేషన్ కాకుండా చూడాలని అన్ని చెక్ పోస్టుల్లో గట్టి నిఘా ఉంచాలని పోలీస్ అధికారులు, సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహిస్తుందన్ని పేర్కొన్నారు.

అంతకు ముందు వ్యవసాయ మార్కెట్ గోదాంలో ఏర్పాటు చేసిన స్టాంగ్ రూమ్స్ ను పరిశీలించి ఏర్పాట్ల పై సంతోషం వ్యక్తం చేశారు.

తదుపరి మీడియా సెంటర్, సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్, ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు.

ఈ సమావేశంలో సూర్యాపేట అదనపు కలెక్టర్లు ప్రియాంక, బి.ఎస్. లత, నల్గొండ ఆదనపు కలెక్టర్ శ్రీనివాస్, ట్రైనింగ్ ఐపీఎస్ రాజేష్ మీనా, ఏ.ఎస్.పి నాగేశ్వర రావు, సి.ఈ. ఓ అప్పారావు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, డి.సి.ఓ పద్మ, ఆర్.డి.ఓ లు వేణుమాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాస్, తహాశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీవోలు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి రంజాన్ శుభాకాంక్షలు



**ఖమ్మం:** రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను గురువారం జరుపుకోనున్న సందర్భంగా ఉభయ జిల్లాలతో పాటు రాష్ట్రంలోని ముస్లింలందరికీ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులు ఎంతో నిష్ఠ తో ఉపవాసాలు(రోజా) ఉండి.. ఆకలిదప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో..పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇదని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త (స) ఆదేశానుసారం.. అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదని మంత్రి పొంగులేటి అభివర్ణించారు. అంతటా ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంబరంగా జరుపుకోవాలని, ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## తల్లాడలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్





**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 10 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ బుధవారం తల్లాడలో పర్యటించారు. తల్లాడకు చెందిన తన మిత్రుడు యాచవరపు సురేందర్ రెడ్డి తల్లి సుశీలమ్మ దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా నారాయణపురంకు చెందిన కర్లకంటి దివ్య ఇటీవల మృతి చెందింది. ఆయన ఆ కుటుంబాన్ని పరామర్శించి మృతిని గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడోద్దని అండగా ఉండాలని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, ఎంపిటిసి దగ్గుల రఘుపతి రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, నాయకులు రాయల బాబు, వడ్డే రామారావు మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, పగడాల లచ్చిరెడ్డి, ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, వేమిషెట్టి నాగన్న, యువజన నాయకులు కటిక కిరణ్ కుమార్, పొట్టేటి జనార్దన్ రెడ్డి, గొడుగునూరి లక్ష్మారెడ్డి, పైడిపల్లి రవి, అనుమల కృష్ణ, బెగ్ నాగుల్ మీరా, తదికమల్ల వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## సుంకిశాల గ్రామం నుండి టిఆర్ఎస్ కార్యకర్తలు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక .

జిల్లా నాయకులు చేరుకు శివయ్య గౌడ్ ఆధ్వర్యంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 11.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్. ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు ఈతాపు రాములు. మాజీ సర్పంచ్ మొగిలి పాక నరసింహ మాజీ ఉపసర్పంచి కొండల్ రెడ్డి జిల్లా నాయకులు ఈతపు రాములు గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి వీరస్వామి బొక్క బుచ్చిరెడ్డి ఇంజమూరి రమేషా పోలపల్లి బాలకృష్ణ మరియు గ్రామంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు 200 మంది వరకు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. బోనగిరి పార్లమెంటు అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో అందరూ కలిసికట్టుగా పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరినారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీపీ. జడ్పిటిసి. మాజీ సర్పంచులు.మాజీ ఎంపీటీసీలు మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.